* ఇల్లుగలవాళ్ళూ-

అద్దెకున్నవాళ్ళు *

"అబ్బబ్బ! మా యిల్లుగలాయనతో ఛస్తున్నాననుకో వోయ్! ఇంకెక్కడయినా వేరొక మంచి పోర్షన్ వుంటే చూచి పెడుదూ పుణ్యముంటుంది" అంటాడో వెంకటా్రివు- తోటి గుమస్తా సుబ్బారావుతో.

'అబ్బబ్బ! అదేమిటోగానీ- మా యింట్లో అద్దెకున్నవాళ్లు! అదేం సోద్యమో- ఎక్కడా చూడలేదమ్మా- అసలు అలాంటి వాళ్లని తెలిస్తే ఛస్తే అద్దెకిచ్చేవాళ్ళమూ?' అంటూ ఒక యింటావిడ దారినపోయే దాసమ్మను పిలిచి మరీ రిమార్కు చేస్తుంది. ఈ బాదరబందీలు మన కెందుకు లెమ్మని కొంబోలు- గంగ శివుని నెత్తిమీంద, విష్ణుమూర్తి పాముతలకాయమీందా- పరమేశ్వరుడు ఎక్కడో పర్వతంమీందా- కాపురాలు పెట్టు కున్నారు.

ఈ యిల్లుగలవాళ్ళకూ- అద్దెకున్నవాళ్ళకూ- మొదట్లో అంటే కొత్తలో- పొత్తుకుదిరినా- తరువాత అది కాస్తా వృత్త దయి చిన్నసైజు కీచులాటలమీందుగా- పెద్దసైజు కొట్లాటల దాకా ప్రియాణిస్తుంది.

ఆఫీసుల్లో బుర్రలు పాడుచేసుకునే క్లర్కేశ్వరావులకు ఈ గొడవలన్నీ వుంటే ఇంకా ఇబ్బంది పడిపోయి- ఆఫీసులకు నెలలతరబడి శలవులు పెట్టేస్తారేమోననే భయంతో- ఈ కీచులాటల అపాయాన్ని తప్పించటానికి ఉపాయం కనిపెట్టి సాధ్యమైనంతమందికి ప్రభుత్వమే గృహాలను నిర్మించి అద్దెల

కిచ్చుకుంటోంది. (అందులో కూడా ప్రభుత్వం స్వార్థపరత్వాన్ని చూపిస్తోందని ఢంకామీద దెబ్బకొట్టినట్లు వ్రాసేయమని మా మిత్రుడు వేపుకుతింటున్నాడు. నాకు మాత్రం ఆవిధంగా వ్రాయాలని లేదు).

మా బావమరిదికి స్నేహితుడొకాయన మావూళ్లోనే వుంటున్నాడు. ఆయన ఈమధ్య కొంచెం చికాకుగా అప్పుడప్పుడు పరాకుగా వుంటూండడం చూచి– "ఏమండీ తెల్లగా కలువపూవులా కలకలలాడే మీ ముఖారవిందం– ఈమధ్య నల్లని నేరేడుపండులా– వెలవెలపోతుంది– కారణం తెలుసుకోవచ్చా?' అని ప్రశ్నించాను. దానికి ఆయన చెప్పిన సమాధానం ఇది–

'ఏమని చెప్పమంటావోయ్ మిష్టర్ చందం! మాయిల్లుగలాయనతో చచ్చేచావొచ్చిందనుకో–కరెంటూ–ట్యాపూ (కుళాయి) జాయింటు కావటంవల్ల వచ్చిందిదంతా! కరెంటు దగ్గర మొగాళ్లం మేమిద్దరం సర్దుకుపోతున్నా– కుళాయిదగ్గర ఆడాళ్ళు ఊరుకోవటంలేదు. నేను ఈబ్యాంకు సర్వీసులో చేరి అయిదేళ్లయిందా? ఈఅయిదు సంవత్సరాలనుండీ నాకు మరో వూరు బదిలీలు లేకపోయినా కనీసం ఇప్పటికి ఆరున్నొక్క ఇళ్లయినా మార్చివుంటాను. వచ్చే నెలాఖరులోగా వేరేఇల్లు చూడకపోతే పుట్టింటికి పోతానని బెదరిస్తోంది మా ఆవిడ. ఏం

చెయ్యాను చెప్పు!' అన్నాడు లేనిపోని విషాదం అంతా ముఖంమీదకు తెచ్చుకొని.

'తనకుమాలిన ధర్మం పనికిరాదన్నారు' కనుక ముందు నాగోడు వ్రాసుకుని మరో పత్రికలో ఇతరుల గురించి (పర్మిషన్ తీసుక మరీ) వ్రాస్తాను.

నేను ఇంటికోసం పదకొండురోజులు హోరాహోరీగా వెతికేసి చివరకు 'అల వైకుంఠపురములో నగరిలో ఆమూల మేడలో' అన్నట్లు వూరికి మధ్య ఒక చిన్నసందులో వున్న ఇళ్ళలోకల్లా మంచి ఇంటి రెండో భాగం ఖాళీ అయిందని హోటల్లో ఎవరో అనుకుంటూంటే విని–ఆఫీసుకు శెలవురాసి పడేసి వెళ్ళాను. ఆపోర్షను తలుపుమీద 'అద్దెకు' అని వున్న మూడేమూడు అక్షరాలు వ్రాసివున్న కాగితం అతికేసి వుంది. అది చూచిన తరువాత నాకు తెలియకుండా నాలో నాకే కలిగిన ఆనందం ఇంతని చెప్పలేను; ఇలా అని వ్రాయలేను. అంతెందుకూ– నేను మొదటి తరగతిలో బి. ఎ. ప్యాసయినప్పుడు గాని– అలకపాన్పుమీద నేను అలిగి కూర్చుని– వద్దని మొత్తుకుంటున్నా వినకుండా 'అయిదు వాల్వులూ– మూడు బ్యాండులూ వుండే మర్ఫీ రేడియో– ఏమయినాసరే ఇస్తాను' అని అంతకన్నా మొండికేసి కూర్చున్న మా మామగారిని చూచిగాని అంత ఆనందం పొందలేదంటే నమ్మండి.

'ఎవరండీ లోపలా?' కాలరు సరిచేసుకుని ఆయింటి తలుపు తట్టాను. ఒకపదునారేండ్లపిల్ల- పోలిక అందగత్తె. తలుపుతీసి- నాఅంత మొగాణ్ణి నన్నుచూచి-బలవంతంగా సిగ్గుపడిపోయి- మాట్లాడలేక-మాట్లాడలేక 'ఎవరుకావాలండీ?' అని అడిగింది. నాకు నీరసమొచ్చింది. అరగంటసేపు అంత భారీఎత్తున ఫీలింగు ఖర్చుపెట్టి చిన్న డైలాగు వాడినందుకు-

'ఇల్లు కావాలండీ' అన్నాను పక్క-పోర్షన్‌మీదికి దృష్టిని ప్రసరిస్తూ-

'ఎవరమ్మాయ్!' అంటూ ఒక సింగనాథం లింగనాథం గారు రానేవచ్చారు అంతలో-

నేను చెప్పాను ఇల్లుకావాలని. ఆయన నానోటిలోమాట గొంతుకలో వుండగానే 'ప్చ్'అని పెదవివిరిచాడు. నావేరెబ వుట్స్ అన్నీ అంటే- ఏ వుద్యోగంలో వున్నానో-అంతవరకూ ఎవరింట్లో అద్దెకు వుంటున్నానో-దాన్ని ఇప్పుడు వదలి వేయ టానికిగల కారాణాలేమిటో- కూలంకషంగా తెలుసుకున్న పిదప 'నీకు పెళ్లి అయిందా' రావలసిన ప్రశ్నను వేయనే వేశాడు ఉద్దండుడు.

'ఆహా! బ్రహ్మాండంగా! మామగారు నాలుగువేలు కట్నం ఇస్తామని చివరకు పెళ్లిపీటలమీద మూడువేలే ఇచ్చాడు కూడా' అబద్ధం చెప్పటానికి సందేహించాలి కానీ- నిజానికి మొహమాట మెందుకని చెప్పేశాను.

'నిజంగానే?' ఆయన అనుమానానికి అదిరిపడ్డాను. అదే ప్రశ్న ఆడదాన్ని అడిగితే గబుక్కున మంగళసూత్రాన్ని ప్రూఫ్‌గా చూపించగలదు. నేనేం చూపించగలను? మామగారివద్దనుండి ఈ సందర్భంలో ఒక సర్టిఫికెట్టు ప్రొడ్యూస్ చెయ్యమంటే నేను ఎవరితో చెప్పుకోను? డైలెమాలో పడ్డాను.

'ఒట్టుగా చెబుతున్నాను- కావాలంటే మామగారి అడ్రస్ ఇస్తాను. ఉత్తరం వ్రాసి ఎంక్వయిరీ చెయ్యండి' అన్నాను తెగించి.

అనుమానంతోనే ఇల్లు చూపించాడు ఆయన. మొత్తం మూడు గదులున్నాయి! ముత్తాతల తరంనుండి వస్తున్నట్లుంది ఆకొంప! వచ్చినఅద్దె పెట్టెలో వేసుకోవటమే కానీ ఆ కొంప బాగుకోసం ఒక రాగి నయాపైసాకూడా ఖర్చుపెట్టి వుండడు ఆలింగనాథంగారు.

ఆయింటిలో (దాన్ని కొంప అంటేనే సబబు అనుకుంటాను) కరెంటుకూడా వుండటం నన్ను నిలువెత్తు ఆశ్చర్యంలో ముంచిపారేసింది. ఆ ఆశ్చర్యాన్ని ఆపుకోనలేక ఆయనకు వెలిబుచ్చాను. దానిమీద ఆయనన్నదిది- 'డిపార్టుమెంటువాళ్లు కరెంటు ఇవ్వం మొర్రో అని మొత్తుకుంటూంటే- ఆరుగురి రికమండేషన్ తీసుకవెళ్లి-ఆరురూపాయిలైనా ఖర్చుపెట్టకుండా ఆరోజుల్లో తెప్పించుకున్నాడట' అఖండుడు.

ఇదివరకు ఇందులో వుండేవాళ్ళు కరెంటు కాకుండా పాతిక ఇచ్చారు. ఇక కరెంటు కావాలంటే 'బల్బుకు ఒక రూపాయి, లేదా మీఖర్చుతో మీరు సెపరేటుగా మీటరు పెట్టించుకుంటే మాకభ్యంతరం వుండదు.' ఆయన రూల్సు అండ్ రెగ్యులేషన్స్ చదవటం మొదలుపెట్టాడు.

'అడ్వాన్సు ఏమయినా ఇవ్వాలండీ' ఈప్రశ్నతో నేను ఆయన చెప్పినవాటికి అంగీకరించినట్లు అనుకొని మరో అరడజనుదాకా నిబంధనలు చదివాడు.

గోడలకు మేకులు కొట్టగూడదు. అవసరమని తలిస్తే పర్మిషన్ తీసుకొనీ– అదీ ఆయన సూచించిన స్థలాన కొట్టాలి. (అసలు మేకులు కొట్టటానికి గోడంతా పొల్లే– చేత్తో గుచ్చితేనే చాలు.) సిగరెట్లు తాగటంకానీ– అలా కాల్చే స్నేహితులను తెచ్చి పిచ్చిపిచ్చి వేషాలు వేయకూడదు. (ఇది బహుశా పెళ్లి కావలసిన ఆయనకూతుర్ల కోసం 'ఫ్రేం' చేసిన నిబంధన అనుకుంటా) వారం పదిరోజులలో సంసారం పెట్టేయాలట! ఒకటవ తారీఖున ఖచ్చితంగా అద్దె ఇచ్చేయాలట! ఇలా అద్దెకుండేవాళ్ల ప్రాణాలు తీయటాన్కి– కావలసిన రూల్సన్నీ చెప్పాడు. ఆకలిమీద వున్నవానికి పచ్చిగడ్డి పచ్చడయినా 'పంచభక్ష్యపరమాన్నం'లా వుంటుందన్నట్లు ఆయన చెప్పిన నిబంధనలకు తలఒగ్గి– మూడు పదికాగితాలు మనవి

కాదనుకొని (ఏజన్మకు సంబంధించిన ఋణానుబంధమో) ఆయన చేతిలో పడేసి- మంచిరోజున వచ్చి చేరుతానని బయల్దేరబోతున్నాను. మూడడుగులు వేసేలోగా ఆయన పిలుపు వినబడి వెనక్కు వెళ్లాను.

'నీకు నిజంగా పెళ్లి అయిందా' అని మళ్లీ ఏమూలనుండి పుట్టుకొచ్చిందో అనుమానం నిలదీసి అడిగాడు.

శుభప్రదమయిన కళ్యాణంవిషయంలోకూడా అబద్ధ మాడుతామండీ! రామరామ! అంత అనుమానమయితే మా పెళ్లినాటి ఫోటో రేపొచ్చినప్పుడు చూపిస్తాలెండి! ఏమను కుంటారో- అన్నట్లు చూశాను ఆయనవైపు. అంతలోనే ఆయన ఏదో గుర్తుకు తెచ్చుకుని నన్ను పిలచి అన్నాడు.

'ఇదిగో మీరెవరో అమాయకుల్లాగా కనిపిస్తున్నారు. (ఆయన ఇల్లు అద్దెకు తీసుకున్నవాడు అమాయకుడే అని తర్వాత తెలిసింది) మా రెండోవాటాలో వుంటున్నాయన గురించి మీకు కొంత చెప్పాలి, లోపలకు రండి కూర్చుందాం' అంటూ లోపలకు తీసుకవెళ్లి కూర్చోబెట్టి కాఫీ తెప్పించి మొదలుపెట్టాడు. ఆయన చెప్పిన కథనం ఇది-

రెండోవాటాలో వున్నాయన మంచివాడు కాడట! శిఖండికన్నా అఖండుడుట. ఆయన దగ్గరకు పిలచి ఆవులించ మని చెప్పి మరీ ప్రేగులు లెఖ్ఖపెట్టేరకమట! ఆయనమాటల్ని నమ్మమని బలవంతపెట్టినాసరే మొహమాటపడి నమ్మవద్దు. ఇక ఆయన ఆడవాళ్ళకూ, ఇంటాయనబాపతు ఆడవాళ్ళకూ పడనేపడదట. ఇల్లు ఖాళీ చేయమంటే- "నీ అద్దె నీకు ఇచ్చి

తంగా ఇస్తున్నప్పుడు ఎందుకు ఖాళీచేయాలి? అయినా ఇంత అర్ధాంతరంగా పొమ్మంటే ఎక్కడకు పోతాం?" అని అంటాడుట. కనుక ఆయనతో మితిమీరి ప్రవర్తించటమూ అతిగా మాట్లాడటమూ పనికిరాదని బోధించాడు. (అసలు అద్దెకున్నవాళ్ళంతా కలిసి ఇల్లుగలవాళ్ళను చులకన చేస్తారని ఆయన భయం.)

మంచిరోజులు చూసుకుని ప్రవేశించాను తరువాత రెండు రోజులకు. అలాచేరిన మరో రెండురోజులకే ఆయింట్లోవున్న 'లోట్లు' తో నా 'పాట్లు' కనబడ్డాయి. మూడు వాటాలకు కలిసి- మెరసి ఒకటే కొళాయి. మేమయినా అవసరం పడితే ఆఫీసులో మరో రెండుగంటలసేపు ఎక్కువ పనిచేస్తాంగానీ ఆ కుళాయిమాత్రిం దాని 'టైమింగ్సు'కు ఒక్క పావునిమిషం ఎక్కువ వుండదు. పొద్దుట నేను లేచేసరికే ఏడుగంటలయి పోయేది. ఆటైముకే ఇంటివాళ్ళ పెద్ద అమ్మాయి రెండో వాటాలో వుండే ఆయన భార్యా మూతివిరుపులతో ఎడ మొఖం- పెడమొఖాలతో నీళ్ళు పట్టుకుంటూంటారు. ఇక సాయంత్రిం నేను కొంపకు చేరుకునేసరికి కుళాయి కట్టేసే వారు. ఇక ఆయింటికి మా ఆడవాళ్ళను తీసుకవచ్చి కాపురము ఎలా పెట్టాలో నాకర్థం కాలేదు. అదే సమయంలో మా మామయ్య ఒకాయన మావూరిమీదుగా హైద్రాబాదు పోతున్నట్లూ- చూడాలని వుందికనుక మధ్యలో మావూరిలో 'జర్నీ' 'బ్రేక్' చేస్తున్నట్లూ ఇంటి అడ్రసు విపులంగా తెలియపర్చమంటూ అంతపొడుగు వుత్తరం ఒకటి వ్రాశాడు-

మతి పోయింది నాకు. "అది యిల్లుకాదూ- అడివి" అని
ఆయనకు యెలా తెలియచెప్పటం ?

"స్టేషన్‌లో దిగగానే మెయిన్‌రోడ్డుమీదుగా వస్తే
దాన్ని ఆనుకుని కుడివైపున ఒకసందు- దానికి ఎడమవైపున
మరో గొంది- ఆగొందులో ధైర్యం చేసి ప్రవేశిస్తే కొన్ని
కొంపలు కనిపిస్తాయి. ఆకొంపల్లోకల్లా కా'స్త బాగావుండి-
ఎత్తు అరుగులున్న ఇంటి మూడోవాటాలో వుంటున్నాను"
అంటూ బాలనాగమ్మను చెరపట్టిన మాయలఫకీరు తన ప్రాణ
మున్న స్థలం 'సంగు'కు చెప్పినట్లు వ్రాశాను. మళ్ళీ ఆయన
వద్దనుండి వుత్తరం లేదు. మనిషి అసలే లేడు.

ఇదంతా ఇల్లుగలవాళ్ళను విమర్శిస్తూ వ్రాస్తున్నానని
మీరనుకుంటే నిష్కారణంగా మీరే విచారపడిపోవాలి!
అటువంటివారు వున్నారక్కడక్కడ అని వ్రాస్తున్నానంతే.

"మాకు కరెంటూ, దొడ్డీ, కుళాయీ సపరేట్‌గా
వుండాలి; ఆరునెలల కొకసారయినా ఇంటికి సున్నం మీ
ఖర్చులతోనే వేయించాలి" అనే గొంతెమ్మ కోరికలు కోరే
"అద్దెకుండే వాళ్ళూ" వున్నారు.

నా రెండేళ్ళ వుద్యోగంలోనూ- ఇప్పటికి ఇల్లు వెతకటం
ఇల్లు మార్చటం కోసం సుమారు వందరూపాయలు పైగా
ఖర్చు- పదిహేనో- పదిహేడో క్యాజువల్ లీవులు ఖర్చుపెట్టు
కొన్నా, మత్‌గోడ్ వ్రాసుకున్నాను తప్ప ఏ ఒకర్ని ఉద్దేశించి
వ్రాయలేదు.

---